# NATURE IS ALWAYS RIGHT

# ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే !

**ది. 11. 05. 1997 నుండి 15. 05. 1997 వరకు**

నెల్లూరు జిల్లా కాకివాయిలోని

“శ్రీ హంస రామ” ఆశ్రమము నందు నిర్వహించబడిన

గోవర్ధనగిరి ఉత్థాన శిబిరమునందు

## మాస్టర్ ఆర్.కె. ఇచ్చిన సందేశము

## ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే!


మొదటి ముద్రణ :

రెండవ ముద్రణ : **24.10.2015**

మూడవ ముద్రణ : **26.01.2023**

సందర్భం : వసంత పంచమి

పుస్తక రూపకల్పన : **గురు సీతారామ్**
పంచవీరభద్ర, **8-2-6/7,**
ఎన్. అగ్రహారం, భీమవరం-**534 201.**

డి.టి.పి. : **వాసవి గ్రాఫిక్స్,** నల్లకుంట, హైదరాబాద్-**44**
సెల్: **8712125005**

వెల: 50/-



ప్రతులకు మరియు వివరాలకు
**Sri Gayatri Paralalithamba Spiritual Org.**

**A. Udaya Bhaskar**

H.No.2-2-1152/4/1, Tilaknagar,
New Nallakunta, Hyderabad 500 044. T.S.
Cell Nos. 9492849026, 040-27560045.

**website: srigayatriparalalitamba.com**







పరా లలితాంబ శ్రీవిద్యా క్రియాయోగ ట్రస్ట్,
తిలక్‌నగర్, హైదరాబాద్ వారి తరపున
**శ్రీ ఎ.ఉదయ భాస్కర్ గారి సౌజన్యముతో**
2015 లో ఈ పుస్తకము పునర్ముద్రించబడినది

వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

**గురు సీతారామ్**

ఓం...........ఓం...........ఓం..............

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః**

**అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**యత్పదం దర్శితంయేన తస్మై శ్రీ గురవే నమః**

క్యాంప్ నుంచి ఇంటికి వెళుతున్నప్పుడు కొన్ని విషయాలను మనం మళ్ళీ పునరావలోకనం చేసుకుని, అసలు మనం చేస్తున్నది ఏమిటి అనేది అర్థం చేసుకుందాం.

మనది ఒక ఆధ్యాత్మిక సంస్థ కాదు

మొదట మీరు అది చాలా బాగా మనసులో పెట్టేసుకోండి. మీకు వచ్చేటటువంటి అనేక అనుమానాలు కాని, అనేక సందేహాలు కాని ఎందుకు వస్తాయి అంటే, మీరు మిగతా ఆశ్రమాలతో దీనిని పోల్చుకుంటున్నారు.

మిగతా ఆశ్రమాలకి, దీనికి ఏ విధమైనటువంటి పోలికా లేదు.

❖ ఇది ప్రకృతిలో జరిగేటటువంటి విషయాలను మీకు తెలియ జేయటానికి ఏర్పరచబడినటువంటి, అందరికి సానుకూలంగా ఉండటానికి, కలుసుకోవటానికి వీలుగా ఉండే ఒక స్థలం మాత్రమే. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

❖ ఇది ఒక దేవాలయం కాదు.

ఇది ఒక ఆధ్యాత్మిక సంస్థ కూడ కాదు.



ప్రకృతిలోని శక్తులను ఒక లేబరేటరీలో రీసెర్చి చేసి, అనుసంధానం చేసిన తరవాత, వాటిని ఎక్కడ ఉపయోగిస్తాం మనం?

బాహ్య జగత్తులో ఉపయోగిస్తాం. అవి మానవజాతికి ఉపయోగ పడతాయి. ఒక ఏ.సి. ఎవరైనా తయారు చేసినా, ఒక టేప్ రికార్డర్ ఎవరైనా తయారు చేసినా, ఒక ట్యూబ్‌లైట్ ఎవరైనా తయారు చేసినా, అవి అనేక మందికి ఉపయోగపడతాయి.

ఒక ట్యూబ్‌లైటు ఎంతమందికి వెలుగు ఇస్తోంది? ఒక ఫ్యాను ఎంతమందికి గాలి ఇస్తోంది.

మన జీవితాలు అలా మారాలి. అదీ మన ఉద్దేశ్యం.

❖ మన జీవితాలు అలా మారాలి అంటే, మనం ముందు జీవించటం నేర్చుకోవాలి. మనం జీవించటం లేదు, జీవింపబడుతున్నాం.

ప్రక్కవాళ్ళు మన గురించి ఏమనుకుంటారో, నాన్న ఏమంటాడో, పెళ్లాం ఏమంటుందో, చెల్లెలు ఏమంటుందో,సమాజం ఏమంటుందో అనే విపరీతమైనటువంటి భయాలు మనకి.

**ఎందుకు భయం?**

అలా పెంచబడ్డాం మనం. ముందు అది అర్థం చేసుకోండి. ఫస్ట్ స్టెప్ అది.

❖ దైవీ సంపత్తిలో మొట్టమొదట మీరు నేర్చుకోవల్సిన విషయం ఏమిటీ అంటే, అభయం.

**అభయం సత్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః**
**దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్ (భ.గీ.16-1)**

భయము లేకుండుట, అంతఃకరణ శుద్ధి, జ్ఞానయోగము నందు ఉండుట. దానము, బాహ్యేంద్రియ నిగ్రహము, (జ్ఞాన) యజ్ఞము, స్వాధ్యాయము, తపస్సు, ఋజుత్వము (కపటము లేకుండుట) అను సుగుణములు దైవసంపత్తియందు పుట్టినవానికి కలుగుచున్నవి.

నా 8వ యేట మొట్టమొదటి సారిగ నేను అప్పుడే స్కూల్లో అడుగు పెట్టాను. ప్రొద్దున 10 గంటలకి సెంట్రల్ హిందూ స్కూలు. నడిచి వెళ్ళాలి. ప్రొద్దున 4 గంటలకే లేచిపోయి నడిచి వెళ్ళాన్నేను. 6 గంటలకి స్కూలు ఆవరణలో ఉన్నాను.

స్కూలు ఎన్ని గంటలకి అంటే, 10 గంటలకి. ఇప్పటికీ మా స్నేహితులకి నాతో ప్రయాణం చేయటమంటే ఇబ్బందే పాపం.

ఒక గంట ముందు రైల్వేస్టేషన్‌లో ఉండాలి అంటాన్నేను.

భయం! ఎందుకా భయం అనేది మనం అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకుంటే ఆ భయం ఉండదేమో!

భగవద్గీత 16వ అధ్యాయం, దైవీ సంపద్విభాగయోగములో శ్రీకృష్ణుడు మొట్టమొదట చెప్పినటువంటి లక్షణమే అది.

అభయం..మొదట అది నేర్చుకోండి మీరు. ఆ పండితుడు ఏమంటాడో, ఈ శాస్త్రజ్ఞుడు ఏమంటాడో! మనం ఇలా చేస్తున్నాం, ఇలా ఉచ్చారణ చేస్తున్నాం. ఈ ఉచ్చారణ రైటో కాదో? మీకు అనవసరం అది అంటాను. మీరు చేస్తున్నది రైటే అనే ధైర్యం కావాలి ముందు మీకు. ఆ సాహసం కావాలి.



**ఎప్పుడు వస్తుంది ఆ సాహసం?**

ప్రకృతికి అనుగుణ్యంగా మీరు జీవించటం నేర్చుకుంటే అదీ మొట్టమొదట మీరు అర్థం చేసుకోవాలి. ప్రకృతికి అనుగుణ్యంగా జీవించటం అంటే ఏమిటో అర్థం చేసుకోండి.

విజయవాడ నుండి గుంటూరు రావటానికి చాలామంది ఏముంది, బస్సెక్కి రావటమే కదా అంటారు.

బస్సెక్కి వచ్చేస్తున్నారు మీరు. మీ ఉద్దేశ్యమేంటి, మీరు రావాలి అనుకున్నారు కనుక వస్తున్నారు. అది తప్పు. ప్రకృతి మిమ్మల్ని రానిచ్చింది అని మీరు గుర్తించటం లేదు.

ఆ బస్సు టైర్ పంచరయితే చాలు మీరేం చేయలేరు. ఆ బండి అక్కడ ఆగిపోతుంది. ఒక ఘెరావ్ వస్తే ఆగిపోతుంది. చాలా అడ్డంకులు ఉంటాయి.

మీరు ఎక్కాల్సినటువంటి బస్సు టైమ్‌కి, సకాలంలో చేర్చవలసినటువంటి ఆటోడ్రైవరు, ఆ టైమ్‌కి మిమ్మల్ని అక్కడికి చేర్చకపోతే మీ ప్రయాణం ఆగిపోతుంది.

> విశాలమైనటువంటి ప్రకృతి అనేక రకాలుగా మీకు ప్రతీ అడుగు, అడుగునా సహకరిస్తేనే మీరు ఏదైనా ఒక పని చేయగలుగుతున్నారు.అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

మనిషికి ఆర్థిక సమస్యలు ఉన్నా, ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు ఉన్నా, కుటుంబపరమైనటువంటి సమస్యలు ఉన్నా, వీటి అన్నింటికి ఆధారభూతమైనటువంటి ఒక మంత్రం ఉంది.

❖ ఈ మంత్రాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే, ఆ సమస్యలు ఏమవుతాయో నేను చెప్పలేను కాని, ఆ సమస్యల ప్రభావం మీమీద ఉండదు.

**ఆ మంత్రం ఏమిటీ అంటే**,

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ – ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే !

అది అర్థం చేసుకోండి ఎప్పుడూ కూడ.

రైల్వేగేటు వేసేసినప్పుడు చాలామంది ఎంత గందరగోళం పడిపోతారో, గేటు తీయించుకుని మరీ వెళతారు. టైమ్ ఉండి, గేటు తీయించుకోగలిగితే, తీయించుకోండి. దానిని నేను వద్దు అని తప్పు పట్టుకోవటంలేదు.

అది కూడా నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. మీ మాట వినే గేట్‌మేన్ అక్కడ ఉండి, వాడు తెరవటమన్నది కూడా ప్రకృతి మీకు అక్కడ పెట్టినటువంటి ప్రసాదమే కదా?

❖ అందుచేత మీకు ప్రకృతి ఇచ్చినటువంటి ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకోవటమే చేతవ్వాలి తప్ప, లేనిది ప్రకృతి నుండి పొందుదాము అనే కోరిక ఉండగూడదు.

ఈ ఒక్క మంత్రము మీరు ఆలోచించుకోగలిగితే, అర్థం చేసుకోగలిగితే చాలు.

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ – ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే !



మీరు మార్చలేరు దాన్ని. దానినే చాలాసార్లు శ్రీకృష్ణుడు భగవద్గీతలో "కాలోస్మి' అని నేనే కాలాన్ని అని చెప్పాడు.

**కాలోస్మిలోక క్షయకృత్ప్రవృద్ధో**
**లోకాన్సమాహర్తు మిహప్రవృత్తః ।**
**ఋతేపి త్వాం నభవిష్యంతి సర్వే**
**యేవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥** **(భ.గీ. 11-32)**

శ్రీ భగవంతుడు చెప్పెను–(నేను) లోకసంహారకుడనై విజృంభించిన కాలుడను అయియున్నాను. ప్రాణులను సంహరించు నిమిత్తము ఈ ప్రపంచమున ప్రవర్తించుచున్నాను. ప్రతిపక్ష సైన్యములందుగల వీరులు నీవు లేకపోయినను (యుద్ధము చేయకున్నను) జీవించియుండరు (మృతినొందక తప్పరు).

ఈ క్షణంలో మనం ఇక్కడ ఉన్నాం. ఈ క్షణంలో నేను గుంటూరులో ఉండలేను, కొందరు అమలాపురం దగ్గర ఉండలేరు. మీరు మీ, మీ ఊళ్ళ దగ్గర ఉండలేరు.

ఈ క్షణంలో ఇది కరెక్టే. మీకు ఇది కరెక్టే. మీకు ఇష్టం ఉన్నా, లేకపోయినా మీరు ఇక్కడ ఉన్నారు కదా! ఈ క్షణాన్ని మీరు మార్చలేరు.

**కాని మీరు దేనిని మార్చగలరు?**

రాబోయే క్షణాన్ని మార్చగలరు. మీరు ఇక్కడే ఉంటారా, లేకపోతే రాబోయే క్షణాల్లో బస్సెక్కి మీ ఊరు వెళ్ళిపోతారా అనే నిర్ణయం మీకుంది. ఇది అర్థం చేసుకోండి.

మనం ఎప్పుడూ కూడ పాత సంఘటనల బరువులో జీవిస్తాం. మాష్టారు నిన్న కోప్పడ్డారు. అటు మొన్న కోప్పడ్డారు. ఇది చేశారు, అది చేశారు! ఆ సంఘటన జరిగిపోయింది. దానిని గురించి కాదు మీరు ఆలోచించాల్సింది. ఈ క్షణంలో మనము ఏం చేయాలి? ఏ విధంగా జీవించాలి? అది మీరు ఆలోచించాలి.

**కరెక్ట్ నిర్ణయం మీరు ఎప్పుడు తీసుకోగలుగుతారు అంటే**,

ఇప్పుడు ఉన్న పరిస్థితి కరెక్టే అని మీరు నమ్మితే. "నాకు అవకాశం లేదు. నాకు వీలులేదు. నేను కనుక ఎమ్మెల్యేని అయివుంటే, నేను కనుక హోమ్ మినిష్టర్‌ని అయివుంటే ఆ ఆశ్రమం ఇలా ఉండేదా"? ఇవి అన్నీ అర్థరహితమైన ఆలోచనలు. ఇప్పుడు ఉన్నది ఉన్నట్టు స్వీకరిద్దాం మనం.

**స్వీకరించిన తరవాత ఏం చేయాలి మనం?**

దీనిని మార్చుకోవటానికి ట్రై చేయాలి. దీనిని మార్చుకోవటానికి ట్రై చేయటం అంటే, ఆశ్రమాన్ని కాదు మార్చటం, మీ ఆలోచనా విధానం ముందు మారాలి. రిపీటెడ్‌గా నేను చెప్తూవున్న విషయం అది.

మీరు మారండి. మీరు మారితే పరిస్థితులు మారతాయి.

పరిస్థితులను మార్చగలిగేటటువంటి
ఆలోచనాశక్తి, సంకల్పశక్తి మీకు ఉన్నాయి.

ఆ సంకల్పశక్తితో పరిస్థితులను ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు. ఖచ్చితంగా ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు.



❖ కాని మీరు అడిగిన దానిని బట్టి, మీ సంస్కారాలను బట్టి, మీకు ఇదివరకు ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్‌ను బట్టి ఆ మార్పుకి టైమ్ పడుతుంది.

ఇప్పుడు నేను సంగీతజ్ఞుడ్ని అయిపోవాలి అంటే, ఈ జన్మలో అవలేను. కొన్ని జన్మల వరకు సంగీతజ్ఞుగ్ని అవటానికి నా జీవితాన్ని వెచ్చిస్తాను అని నిర్ణయించుకుంటే, ఖచ్చితంగా ఏదో ఒక జీవితంలో నేను సంగీతజ్ఞుడ్ని అవుతాను.

ఈ ఉదాహరణ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

☞ మన భారతజాతి మీ యొక్క ప్రతీ కోరిక తీరుతుంది అని గ్యారంటీ ఇస్తోంది.

కాలం నిర్ణయించదు. కాలాన్ని మీరు నిర్ణయించుకుంటారు.

మీ ఆవేదన, మీ యొక్క పరిశ్రమ బట్టి
కాలం తగ్గుతూ ఉంటుంది, పెరుగుతూ ఉంటుంది.

ఇక్కడ మనం చేస్తూ ఉన్నది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుని దానికి తగినట్టు మీ ఆచరణ పెట్టుకోండి.

**ఏమని పేరు పెట్టాం ఇక్కడ**,

"సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయం" అని. ఆ పేరు పెట్టటానికి ఒక కారణం ఉంది.

**చెప్పాను కదా**,

నాకు గురువుల సంఖ్య చాలా ఉంది. ఏ గురువు చెప్పినా, ప్రతీ సాధనని పరిపూర్ణతకి తీసుకువెళ్ళకుండా ఉండలేదు. వాళ్ళు ఏ విధమైన

ఫలితాలు ఇస్తుందని చెప్పారో, అంతకంటే కొన్నిచోట్ల ఎక్కువ ఫలితాలు వచ్చాయి. వాళ్లకి ఆశ్చర్యం వేసింది. "ఇలాంటి ఫలితాలు ఈ సాధనల వల్ల వస్తాయని అనుకోలేదు రామకృష్ణా!" అని కూడా చాలాసార్లు చెప్పారు వాళ్ళు.

**కాని నా బాధ ఏమిటంటే,**

వీళ్ళు అందరూ కూడా నన్ను తప్పుదోవ పట్టించారు. ఆ దారి నుంచి బయటపడటానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఆ దారి నుంచి బయటపడటానికి కారకుడైన వ్యక్తినే నేను నా గురువుగా స్వీకరించాను.

–పండిత శ్రీరామశర్మ ఆచార్య

ఎక్కడ గురువులందరు నన్ను తప్పుదోవ పట్టించారు. ఎక్కడ శ్రీరామశర్మ ఆచార్య నన్ను బయటపడేశాడు అంటే,

గురువులు చెప్పినటువంటి విద్యని మాత్రమే మనం స్వీకరించాలి తప్ప, గురువుని, అంటే ఆ శరీరాన్ని స్వీకరించకూడదు. మనం చేసేటటువంటి తప్పు అది.

❖ మిగతా అన్ని విద్యలలో మనం విద్యను స్వీకరిస్తున్నాం గురువుని స్వీకరించామా? మీకు ఇంగ్లీషు వచ్చు, తెలుగు వచ్చు. ఎలిమెంటరీ స్కూల్ దగ్గర్నుంచి ఎమ్మెస్సీ లెవెల్ వరకు ఎంత మంది గురువులు మీకు పాఠాలు చెప్పారో

చాలామంది గురువుల యొక్క పేర్లు కూడా మీకు తెలియదేమో ఎలిమెంటరీ స్కూలు టీచర్స్‌లో మీకు బాగా నచ్చిన వాళ్ళు ఎవరో ఉంటే తప్ప. వాళ్ళ పేర్లు గుర్తుంటాయి కాని, ఈనాడు వాళ్ళ స్వరూపాలు



ఎలా ఉన్నాయో కూడ మీకు తెలియదు. తెలియాల్సిన అవసరము లేదు.

**కాని ఏం అవసరంఉంది,**

వాళ్ళు చెప్పినటువంటి విద్య మీకు అర్థమవ్వాలి. కెమిస్ట్రీ చదువుకున్నాన్నేను. కెమిస్ట్రీని 5వ క్లాసు, 6వ క్లాసు నుంచి నేచురల్ సైన్సెస్ అని మొదలు పెడతాం. అక్కడ్నుంచి కెమిస్ట్రీని టెన్త్ క్లాసు వరకూ చదువుతాం, ఇంటర్మీడియట్‌లో చదువుతాం, బి.ఎస్సీ.లో చదువుతాం, ఎమ్మెస్సీలో చదువుతాం, పిహెచ్‌డి డిగ్రీ ఇవ్వటానికి 20 మందో, 30 మందో ప్రొఫెసర్సు, రీడర్సు, లెక్చరర్స్ కలిసి ఉంటారు. వీళ్ళెవరు ఇప్పుడు నాకు గుర్తు లేరు.

ఎవరో ఒకరిద్దరు నా మనస్సును బాధ పెట్టిన గురువులైనా గుర్తు ఉండి ఉంటారు కెమిస్ట్రీలో. లేకపోతే నాకు చాలా దగ్గరగా వచ్చి, వాళ్ళ జ్ఞానాన్ని నేను అర్థం చేసుకుని నా జీవితాన్ని వాళ్ళ లాగా మలుచుకో గలగాలి అని ప్రేరణ యిచ్చినటువంటి గురువులు నాకు గుర్తున్నారు. మిగతా వాళ్ళు గుర్తుండరు.

❖ కాని, 5వ క్లాసు, 6వ క్లాసు నుంచి నేను చదువుకుంటూ వచ్చినటువంటి కెమిస్ట్రీ సబ్జెక్టు ఉందే, అది మర్చిపోలేదు నేను. అది గుర్తుంచుకోవాలి.

❖ ఈనాటి సమాజంలో ఒక గురువు ఉంటే, రెండవ గురువు ఉండ కూడదు! ఒక మంత్రం ఉంటే, రెండవ మంత్రం ఉండకూడదు! ఎంత ప్రమాదకరమైనటువంటి ఆ ధోరణి ఉందో! ఆ ధోరణి

నుంచి ముందు మీరు బయటపడగలగాలి ఇతరులను బయటపడవేయాలి.

**ఎందుచేత?**

భుక్తికి పనికివచ్చేటటువంటి అపరా విద్య-ఈ కెమిస్ట్రీలు, ఫిజిక్సులు, వీటన్నిటిని మన యోగభాషలో, వేదాంత భాషలో అపరా విద్యలు అంటాం. దీనిని నేర్చుకోవటానికి మీకు ఎంతమంది గురువులు కావలసి వస్తోంది

మీరు రఫ్‌గా లెక్క చూడండి. కనీసం 30,40 మంది గురువులు ఉంటే గాని మీకు డిగ్రీ రాదు. ఏంటక్కడ మళ్ళా, మీ కొలీగ్, సహపాఠి ఎవడైనా, కొన్ని మీ డౌట్స్ తీర్చుండవచ్చు. మీ తండ్రి కొన్ని డౌట్స్ తీర్చుండవచ్చు. మీ తల్లి కొన్ని డౌట్స్ తీర్చి ఉండవచ్చు ఆ విషయంలో.

వీళ్ళను మళ్ళీ మనం మన గురువులుగా లెక్క పెట్టుకోవటంలేదు. మామూలు అన్‌అఫీషియల్, అన్‌ఆథరైజ్డ్ గురువులను వదిలేద్దాం.

❖ అపరా విద్యలకే మీకు 20,30 మంది గురువులు కావలసి వస్తే, సంపూర్ణ జగత్తుని అర్థం చేసుకోవటానికి పనికొచ్చేటటువంటి ఆధ్యాత్మిక విద్యని మీరు ఒక జన్మలో, ఒక గురువు దగ్గర పొందలేరు.

జన్మజన్మల సంస్కారాలను బట్టి ఒక జన్మ తర్వాత ఒక జన్మ, ఒక జన్మ తర్వాత ఒక జన్మ పడుతుంది. లలితా సహస్ర నామం చాలా స్పష్టంగా చెప్తుంది ఇది. చరమే జన్మని తథా, చివరి జన్మలో శ్రీవిద్య మీకు అర్థమవుతుంది.



ఇప్పుడు నేను చెప్తున్నటువంటి విద్యని కంప్లీట్‌గా మీరు అర్థం చేసుకోదల్చుకుంటే, దీనిని "శ్రీవిద్య" అని పేరు పెడతాం. చివర్లో పేరు పెడతాం దానికి.

**ఎందుచేత అంటే**,

ఇప్పుడు శ్రీవిద్య అని నేను చెప్తే, ప్రచారంలో ఉన్నటువంటి శ్రీవిద్యకి ఇప్పుడు నేను చెప్తున్నటువంటి శ్రీవిద్యకి లింక్ లేదు. విద్య అదే. సబ్జెక్ట్ అదే. పదాలు అవే, అవగాహన అదే. కాని ఇప్పుడు ప్రచారంలో ఉన్నటువంటి శ్రీవిద్య, మీకు ఉపయోగపడనటువంటి శ్రీవిద్య.

నేను చెప్తోన్నటువంటి శ్రీవిద్య, నిజంగా మీకు 'శ్రీ'ని ఇచ్చేటటువంటి విద్య.

❖ ఈ విద్య ఒక జన్మలో రాదు. అనేక జన్మలలో వస్తుంది. అందుకే, "మాస్టారు మాకు అర్హత ఉందా అంటే", అర్హత లేకపోతే మీరు రారు అని మీతో చెప్తూ ఉంటాను. కొందరు ముందు వస్తారు. కొందరు వెనకాతల వస్తారు.

అక్కడ మీరు నిర్ణయము తీసుకుని, ఇదేదో మీకు కనక స్పష్టంగా అర్థమయితే, ఇంక టైమ్ వేస్ట్ చేయకుండా ఈ దారిలో పడిపోతారు. లేకపోతే నాతో పరిచయం ఉన్నటువంటి చాలామంది 7 ఏళ్ళ తర్వాతో, 8 ఏళ్ళ తర్వాతో ఈ పరిధిలోకి వచ్చి "మాస్టారు ఏడేళ్ళు వేస్ట్ అయి పోయింది, ఎనిమిదేళ్ళు వేస్ట్ అయిపోయింది" అంటారు.

❖ వేస్ట్ చేసుకున్నది మీరు. నేను కాదు. కాని ఇదంతా ఎన్ని జన్మలబట్టి వస్తోందో మీకు తెలియదు. నాకు తెలుసు.

తెలుసు కనుకే మొదట్లోనే మా స్నేహితులకి చాలామందికి చెప్తాను, "మనకి ఎదురుతిరిగిన వాళ్ళు, వీళ్ళెందుకు పనికిరాని వాళ్ళు" అని కొంతమంది గురించి చెప్తారు మా స్నేహితులు.

వాళ్ళే చాలా పనికి వస్తారు చూసుకుంటూ ఉండు, తర్వాత వీడు మనకి చాలా దగ్గరవుతాడు అని చెప్తూ ఉంటాను నేను. వాళ్ళు అలా దగ్గర అవుతూనే ఉంటారు.

"ఎంత అద్భుతంగా తెలుసుకున్నారో మాస్టారు!" అంటారు. తెలుసుకోవటానికి ఏముంది, వీడు మావాడు అని ఎదురుగుండా కన్పిస్తూవుంటే!

**కాని ఇదంతా ఎందుకు చెప్పకొచ్చాన్నేను**,

ఒక జన్మలోనే పూర్తి కానటువంటి ఆధ్యాత్మిక విద్యకి మీకు ఎంతమంది గురువులు కావాలి? ఊహించుకోండి. ఒక గురువుతో అవదది, గురుపరంపర ఉంటుంది.

ఆ గురుపరంపర బట్టే మీకు బాహ్య జగత్తులో గురువులు లభిస్తూ ఉంటారు. అది కూడ అర్థం చేసుకోండి.

❖ ఎక్కడ, ఎప్పుడు, ఏ గురువు గురించి మీరు విన్నా, ఏ మహాత్ముడి గురించి విన్నా, తప్పనిసరిగా వాళ్ళ దగ్గరకు వెళ్ళండి. వాళ్ళు చెబుతూవున్నది వినండి. చెబుతూవున్న దాంట్లో ఉపయోగపడేది తీసుకోండి. వీరు గొప్పా, వాళ్ళు తక్కువా అని విశ్లేషణ చేయకండి. ఏ గురువునీ మనం వదలము.



**ఎందుచేత?**

ప్రకృతిలో ఉన్నటువంటి సమస్తమైనటువంటి జ్ఞానాన్ని ఒకే గురువు మీకు ప్రసాదించలేడు. ఉపనిషత్స్‌లోనే మీరు చూస్తారు, ఒక ఋషి ఇంకొక ఋషి దగ్గరకి తన వాళ్ళని పంపిస్తూ వుంటాడు.

'శ్రీకృష్ణ' సీరియల్‌లోనే మీరు చూశారు కదా! గర్గ మహర్షి ఎక్కడికి పంపిస్తాడు, సాందీపని దగ్గరకి పంపిస్తాడు. తనే చెప్పొచ్చుగా!

అలాగ ఋషులు పరస్పరం తమ శిష్యులను ఒకచోట నుంచి ఒక చోటకి పంపించేవారు. ఆ జ్ఞాన సంపదని ప్రోది చేసుకుని శిష్యుడు మళ్ళా తిరిగొచ్చేవాడు. ఆ శిష్యుడు తన కొడుకైనా సరే పంపించేవారు.

ఉద్దాలక ఋషి శ్వేతకేతువుని "ఏది నేర్చుకుంటే అన్నీ నేర్చు కుంటావో, ఆ విద్యను నేర్చుకునే వచ్చావా" అని అడుగుతాడు.

అంటే అర్థం ఏమిటి, తండ్రే పెద్ద ఋషి అయినా కూడ తన కొడుకుని ఇంకొక చోటకి పంపించాడు. ఇది అర్థం చేసుకోండి. అందుకే ఈ విద్యని నేర్చుకోవటానికి మనం స్థాపించుకున్న విశ్వ విద్యాలయానికి "సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయం" అని పేరు పెట్టాం.

ఏ గురువు ఏం చెప్పాడో, మీరు అర్థం చేసుకోలేకపోవటం వల్ల ఈ గందరగోళం వస్తోంది. ఒకే గురువు ఒకే విషయాన్ని ఒకేలాగ చెప్పడు. అలాంటిది ప్రకృతిలో ఉన్నటువంటి అనేక శక్తుల గురించి చెప్పటానికి గురువులు ఎన్ని రకాలుగా చెప్తారు?

ఒక్కొక్క గురువు, ఒక్కొక్క విషయాన్ని, ఒక్కొక్కలాగ స్ట్రెస్ చేస్తారు.

❖ మనకి అవసరమైనటువంటి, ఈ దేశ, కాలానికి అనుకూలంగా ఉన్నటువంటి పన్నెండు గురు గ్రూప్స్‌ని నేను ఎన్నుకున్నాను.

**ఇంకా లేరా?**

చెప్తున్నాను కదా, సకల సమర్ధ సద్గురువాణి, వాళ్ళందర్నీ కలుపుకుంటాం మనం. కాని కలుపుకుని, గురువుల యొక్క శరీరాలను మనం పట్టుకోము. వాళ్ళు ఏ విద్యనైతే బోధిస్తున్నారో దానిని అర్థం చేసుకుని, ఆ విద్యని మీరు సొంతం చేసుకోవాలి. అది గుర్తుంచుకోండి. సాధనా రహస్యం అదే. ఆ విద్య మీ సొంతం అవ్వాలి.

ఇప్పుడు కెమిస్ట్రీ ఉంది. కెమిస్ట్రీలో ఏదైనా ప్రాబ్లెమ్ వస్తే మళ్ళీ నేను కెమిస్ట్రీ పుస్తకం తియ్యను. మీకు నచ్చినటువంటి ప్రాబ్లెమ్స్‌ని నా జ్ఞానంతో సాల్వ్ చేస్తాను.

ఇంజనీరింగ్ చదివాడు. పాసయ్యాడు, డిగ్రీ తీసుకున్నాడు. డిగ్రీ తీసుకున్న తరువాత ఇంజనీరింగ్ సమస్య ఏదైనా వస్తే మళ్ళీ అతను పుస్తకాల జోలికి వెళ్ళడు. ఆ ఇంజనీరింగ్ విద్య అతని సొంతం అయిపోయింది. కనుక క్షణంలోనే ఏం చెయ్యాలో నిర్ణయించుకుని, చెయ్యవలసింది చేస్తాడు.

ఒక డాక్టరు ఉన్నాడు. ఆ డాక్టరీ విద్య అతని సొంతం అయిపోయింది కనుక, ఏదైనా పనిచేస్తూ ఉండొచ్చతను, కానీ బాధతో ఉన్నటువంటి ఎవరైనా వ్యక్తి వస్తే, ఆ వైద్యవృత్తి తనకి సొంతం అయిపోయింది కనుక దానిని ఉపయోగించుకుని ఆ క్షణంలోనే ఆ వ్యక్తికి కావలసినటువంటి రిలీఫ్ ఇవ్వగలుగుతాడు.



☞ మరి ఆధ్యాత్మిక విద్య మన సొంతం అవుతోందా? అదీ మీరు ప్రశ్నించుకోవలసింది.

❖ ఆధ్యాత్మిక విద్య మీకు సొంతం అవ్వాలి అంటే, 14 కండిషన్స్ ఉన్నాయి. ఆ 14 కండిషన్స్ ఏమిటో గుర్తుంచుకోండి.

ఇది గుర్తు ఉంటే మీరు ఎంత ముందుకు వెళుతున్నారో, ప్రతీరోజు మీరే అంచనా వేసుకోవచ్చు.

మానవ శరీరాన్ని అర్థం చేసుకోవటానికి 6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంథులు ఇవే ఉన్నాయ్.

6+5=11, 11+3=14.

❖ ఈ దిశలో వెళ్ళటానికి మీరు చేస్తోన్నటువంటి సాధన ఎందుకైనా ఉపయోగపడుతోందా? ఉపయోగపడితే కరెక్ట్ అది. ఉపయోగపడకపోతే వేస్ట్. సాధన కరెక్ట్ అవ్వవచ్చు. కానీ మీ మనస్సు దానిమీద లేనపుడు అది రాదు.

ఇప్పుడు సూర్య నమస్కారాలే ఉన్నాయి. ఫిట్‌నెస్ కోసం ఉపయోగిస్తున్నారు చాలాచోట్ల యోగాసనాలు. నాకు ఎంత బాధేస్తుందో!

యోగాసనాలు ఎక్సర్‌సైజ్ కావవి.
యోగానికి సంబంధించి నటువంటి పోస్టర్స్.

వాటిని మీరు దేనికి వాడుతున్నారు? నేను చాలా చోట్ల చూశాను. ఆరోగ్యం కోసం మాత్రమే వాడుతున్నారు.

**దాని వల్ల ఏమవుతోంది,**

వాటి యొక్క ఇతర లాభాలను మీరు పొందలేకపోతున్నారు. కష్టపడుతున్నారు మీరు. యోగాసనాలు నేర్చుకుంటున్నారు. నేర్చుకోండి యోగాసనాలు. యోగాసనాలు నేర్చుకోవటంలో ఏమీ తప్పులేదు. కానీ, యోగాసనాలు ఏ యోగాన్ని ఇస్తున్నాయి మీకు?

మహావీరుడికి ఆధ్యాత్మిక విద్య యొక్క పరాకాష్ఠ అయినటువంటి సమాధి, గోదూహ ఆసనంలో లభించింది అని శాస్త్రాలు చెప్తాయి.

**గోదూహ ఆసనం అంటే తెలుసుకదా,**

ఆవు పాలు పితకటానికి కూర్చునేటటువంటి పోజ్. యోగవిద్యకు అనుకూలమైనటువంటి అనేక ఆసనాల గురించి మనం చెప్పుకుంటూ ఉంటాం. కాని ఆ ఆసనంలో కూర్చున్నప్పుడు మన మనస్సులో ఈ విషయం మీకు చాలా స్పష్టంగా గుర్తుండాలి.

5 కోశాల గురించి సాధన చేస్తున్నారా,

6 చక్రాల గురించి సాధన చేస్తున్నారా,

3 గ్రంథుల్ని భేదించటానికి సాధన చేస్తున్నారా?

ఇది మీరు మర్చిపోతే, మీరు ఏ సాధన చేసినా వేస్ట్. ఎందుకు చేస్తున్నారో మీకు తెలియదు.

❖ ఇది తెలిస్తే, ప్రతీరోజు మీరు చేసినటువంటి సాధన స్టెప్ బై స్టెప్ మిమ్మల్ని అక్కడకు తీసుకెళ్తుంది. అందుకే మనం దత్త ప్రదక్షిణాలు చేసినా, సూర్య నమస్కారాలు చేసినా, ఓం ద్రాం అనేటటువంటి



సాధన చేసినా, నెక్ ఎక్సర్‌సైజ్ చేసినా, ఖేచరీ ముద్ర చేసినా వాటిని మీ మనస్సులు మారాలి అని ఆధ్యాత్మికతతో లింక్ కలుపుతున్నాం.

**కానీ బాధ ఎక్కడొస్తోంది,**

మనస్సులు మారటం లేదు.

> ప్రకృతి మనల్ని ఎక్కడ ఏ విధంగా ఉంచిందో,
> అదే కరెక్ట్ అన్న భావన మీకు రానంత వరకు
> ఆధ్యాత్మికతలో మీరు అడుగు పెట్టలేరు.

**మళ్ళీ చెప్తున్నాను అర్థం చేసుకోండి,**

షడ్చక్ర జాగరణ జరగవచ్చు. పంచకోశ జాగరణ జరగవచ్చు. 3 గ్రంథులు విడిపోవచ్చు. రావణాసురుడికి జరిగిందది. హిరణ్య కశిపుడికి జరిగింది. వాళ్ళందరూ సద్బ్రాహ్మలే. కానీ, రాక్షసులుగా పేరు పొందారు వాళ్ళు. యుగాలు మారిపోయినా వాళ్ళ రాక్షసత్వాన్ని మనం మర్చిపోలేకుండా ఉన్నాం.

యుగాలు మారిపోయాయి. కానీ రావణాసుడు అనగానే రాక్షసుడు గుర్తొస్తాడు తప్ప, వాడు బ్రహ్మ యొక్క పుత్రుడే, అతన్ని చంపినందుకు రాముడికి బ్రహ్మహత్యా దోషం చుట్టుకొంది అన్న సంగతి మనకి ఎప్పుడూ గుర్తు రాదు.

**కారణం ఏమిటి?**

ఆధ్యాత్మికత ప్రకృతితో జోడింపబడలేదు.

☞ నేను మీ దగ్గర కోరుకునేటటువంటి లక్షణం ఇది.

మీరు ఎక్కడున్నారో అక్కడ సుఖంగా లేరు, ఆర్థిక సమస్యలు పీడిస్తున్నాయి, అయినా అది కరెక్టే. ఇటీజ్ రైట్ అన్న భావన మీరు అర్థం చేసుకోండి.

☞ ఇది మిమ్మల్ని సంతోషపర్చటానికి చెప్పేటటువంటి మాటలు కాదు. ఇదే నిజమైనటువంటి ఆధ్యాత్మికత. అది అర్థం చేసుకోండి మీరు. మీరు ఎక్కడ ఉన్నా, ఎంత మానసికమైనటువంటి అసంతులనలో ఉన్నా,

☞ మీకు ఉన్న కష్టాలు, మిగతా భక్తులకు వచ్చినటువంటి కష్టాలతో పోల్చి చూసుకుంటే ఏంటిట?

అర్జునుడు, భీముడు, నకుల, సహదేవుడు, ధర్మరాజులాంటి వాళ్ళ భార్యని వాళ్ళ కంటి ముందే, వాళ్ళ తాలూకు వాళ్ళే అవమానిస్తూ ఉన్నారు.

> ఇంతకంటే పెద్ద అవమానం
> ఈ కలియుగంలో మీరు ఇంకొకటి ఊహించగలరా?
> జరిగిందా ఇట్లాంటి అవమానం ఎవరికైనా?

❖ కలియుగం కలియుగం అని ఉత్తినే మనంయుగాన్ని దూషిస్తాం గాని, ఊహించండి ఆ అవమానం ఎలాంటిదో!



అందులో ఎలాంటివాళ్ళు వాళ్ళు? ఒక్కొక్కడు చీల్చి చెండాడై గలడు అందర్ని. కాని ఎందుకు ఊరుకున్నారు? "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్" ప్రకృతి కరెక్ట్. ఏమి చేసినా కరెక్టే చేస్తుంది. మీకు అవమానం కావచ్చది. మీ అహంకారాన్ని అది తృప్తి పర్చలేకపోవచ్చు.

❖ రామాయణ, మహాభారతాల్లో మీరు నేర్చుకోవలసింది అది. అదీ ఆధ్యాత్మికత అంటే. శక్తి సంపన్నులు కారా పాండవులు? కనీసం వాళ్ళు ప్రయత్నించవచ్చు కదా, ద్రౌపదిని సంరక్షించటానికి? ప్రయత్నించక్కరలేదు.

> మీరు నిజంగా ప్రకృతి కరెక్టే అని ఎప్పుడైతే స్వీకరిస్తారో,
> పరిపూర్ణమై నటువంటి స్వీకరణ ఎక్కడైతే ఉంటుందో,
> అక్కడక్కడ ఆ గురువు యొక్క అనుగ్రహము
> మీకు ఆ కష్టాన్ని దాటిస్తుంది.

☞ కష్టాన్ని దాటిస్తుంది.

> కష్టాన్ని తీసివేయాలో, వద్దో ప్రకృతిని నిర్ణయించుకోనివ్వండి.

అదీ మనం నేర్చుకోవాలి. "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్". కష్టం రానివ్వండి. బాధగా ఉందా, రానివ్వండి. బాధపడండి. పాండవులు బాధపడలేదు అని ఎవరైనా చెప్పారా? చాలా ఆనందంగా భజనలు, కీర్తనలు పాడుకుంటున్నారా ద్రౌపదికి అవమానం జరుగుతూవుంటే? లేదే! భజనలు అవీ ఏమీ పాడుకోలేదు.

**పళ్ళు ఎంతగా పట పటలాడించుకున్నారంటే,**

భయంకరమైనటువంటి ప్రతిజ్ఞలు చేసుకున్నారు వాళ్ళు.

**కానీ, ఎప్పుడా ప్రతిజ్ఞలు తీరుస్తారు?**

ప్రకృతి దానికి అనువైన కాలం ఇచ్చినప్పుడు.

❖ ఎన్నాళ్ళకు, ఎన్ని సంవత్సరాల తర్వాత ఇచ్చిందో ప్రకృతి తెలుసు కదా మీకు.

మరి మనకి ఒక రెండు సంవత్సరాలలో,
మూడు సంవత్సరాలలో కష్టకాలం వచ్చేసరికి ఆ కష్ట కాలాన్ని
మీరు ప్రకృతి కరెక్టే అని ఎందుకు అనుకోలేకపోతున్నారు?

మీరు అనుకున్నా అనుకోలేకపోయినా అది కరెక్టే. మీరు చేయగలిగింది ఏం లేదు. అది అర్థం చేసుకోండి అక్కడ. ఏమీ చేయలేరు మీరు. అరటి తొక్క మీద ఐన్‌స్టీన్ కూడా కాలు పెట్టాడు. "అమ్మో ఈయన ఇన్‌స్టీన్, నోబుల్ ప్రైజ్ విన్నర్, కాలు జార కూడదు!" అని ఏం ఉండదు ప్రకృతిలో.

నేచర్, ప్రకృతి. సకల భోగ్యాలు అనుభవించగలిగేటటువంటి స్త్రీ, ద్రౌపది. శ్రీకృష్ణుడు లాంటివాడు ఆమెకు దాసోహం. ఆవిడ యొక్క భక్తి అంత పరాకాష్ట.

ఎప్పుడైనా కె.ఎమ్. మున్షీ వ్రాసినటువంటి "కృష్ణావతార" పుస్తకం దొరికితే చదవండి. ద్రౌపది యొక్క కేరెక్టర్ ఎలా ఉంటుందో మీకు తెలుస్తుంది. మరీ మరీ చదవండి.



నా జీవితాన్ని పూర్తిగా మార్చివేసినటువంటి సీరీజ్ ఇవి. మున్షి కృష్ణావతార. భవన్స్ జర్నల్‌లో 60లో ఆ సీరియల్‌లో పడింది.

పుట్టటమే 16 యేళ్ళ వయస్సుతో సర్వాలంకారభూషితగా పుట్టింది. ద్రోణాచార్యుడు మీద కసి తీర్చుకోవటానికి ద్రుపదుని యొక్క పుత్రికగా పుట్టింది. సాధారణ స్త్రీ కాదు ఆవిడ. యజ్ఞకుండములోంచి ఉద్భవించి నటువంటి స్త్రీ.

"చిదగ్ని కుండ సంభూతా దేవకార్య సముధ్యతా" అటువంటి స్త్రీ సైరంధ్రిగా పనిచేయాల్సి వచ్చింది.

ఇంకొక భాషలో చెప్పుకోవాలి అంటే, పనిమనిషి. అందులో ఏమి డౌట్ లేదు. ఈనాడు మన పనిమనిషి ఎంతో, ఆనాడు సైరంధ్రి అంత. కీచకుడి దృష్టి పడింది. ఏం చేయగలిగింది?

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేదే
భక్తుల యొక్క చరిత్ర మనకు చెప్పేది.

అది మర్చిపోతాం మనం. "ఇది చేయలేకపోయామే! అది చేయలేకపోయామే!".

**ఎందుకు ఇది ఇంత వివరంగా చెప్తున్నాను అంటే,**

"గడువు లోపల కొన్ని పనులు మేం చేయలేకపోయాం కనుక నేను చేతకానివాణ్ణి" అంటున్నారు. మీరు చేతకాని వాళ్ళో, కాదో నాకు తెలియదు.

**నాకు తెలిసిన విద్య ఏమిటీ అంటే,**

అదీ రైటే! మీరు చేయగలిగితే, ఓ.కె. చేయలేకపోయినా, ఒకేయే. నా మనస్తత్వం అదే. మీ మనస్తత్వం కూడా అలా అవ్వాలి. కానీ ఇక్కడ ఒక కండిషను ఉంది.

మీరు చేయవలసినంత ప్రయత్నము
పరిపూర్ణంగా చేశారా, లేదా?
నేను కోపగించుకున్నా, ఆనందించినా
ఆ ఒక్క కండిషన్నే చూస్తాను.
రిజల్ట్ ఏమైందో నాకు అనవసరం.

ఒక పాంప్లెట్ ప్రింట్ చేస్తే, అందులో పది తప్పులు ఉంటే, అది ఖచ్చితంగా నాకు కోపం రావల్సిన విషయమే. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ కాదది. మీరు వాడికి డబ్బు ఎందుకిస్తారు? మీకు కావలసినట్టు వాడు ప్రింట్ చేయాలని. "వాడు విసుక్కుంటున్నాడు మాష్టారు!".

విసుక్కుంటే వాడి దగ్గరికి వెళ్ళకండి. వాణ్ణి మీరూ విసుక్కోండి. కాని వాడు విసుక్కుంటున్నాడు అని చెప్పి ఒక పేజీ పాంప్లెంట్లో కూడా తప్పొస్తే అర్థం ఏముంది?

అక్కడ కోపం నాకు. అది నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అంటే ఒప్పుకోను. ఎందుకు నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ కాదు? మరి ప్రూఫ్ రీడింగ్ ఎందుకింక?



**మీరు ఈ ఫార్ములాను ఎక్కడ ఉపయోగించుకోవాలో, ఆ తేడా అర్థమైందా?**

పరిస్థితి మీ చేతిలో లేనప్పుడు,
మీరు శాయశక్తులా ప్రయత్నం చేసినప్పుడు కూడా
పరిస్థితి మారకపోతే, అప్పుడు "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్".

ప్రకృతిని తల్లీ అంటాం మనం. మాతా అంటాం మనం. తల్లి ఎవర్నీ బాధపెట్టదు, బాధ పెట్టలేదు ప్రకృతి ఎవర్నీ. మీరు బాధపడతారు. ప్రకృతేం బాధపెట్టదు. ఎండాకాలం ఎందుకొస్తుంది? రేపు పంటలు పండాలి కనుక.

రేపు పంటలు పండకపోతే మీకు తిండి ఉండదు. చల్లగా ఉందనుకోండి వాతావరణం, నెక్స్ట్ ఇయర్ నో ఫుడ్. అందుచేత, ప్రకృతి మాత యొక్క తీవ్రత కూడా మీకు వరదానమే. ఇది అర్థం చేసుకుని ఇక్కడ్నుంచి వెళ్ళండి. మీ కష్టాలు తీర్చేటటువంటి బాధ్యత గురువుకి ఉంది. తీరుస్తాడు. తీర్చాడు!

ఏ భక్తుడికి తీర్చలేదో మీరు చెప్పండి? కానీ, ఎప్పుడు తీర్చాలో గురువుని నిర్ణయించుకోనివ్వండి. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా నిర్ణయం గురువుదే అది. మీరు చేయగలిగిందేం లేదు అక్కడ. యు ఆర్ హెల్ప్లెస్. కాని ఆ హెల్ప్లెస్నెస్లోనే ఆనందం ఉంది.

శిష్యుడి యొక్క హెల్ప్లెస్నెస్
గురువుకి ఎంత ముచ్చటగా ఉంటుందో!

కాని ఆ హెల్ప్‌లెస్‌నెస్‌లో కూడా మీరు చేయగలిగినటువంటి ప్రత్యామ్నాయ పరిస్థితులు మీరు ఎన్నుకున్నారా? ఇది మిమ్మల్ని మీరే క్వచ్చన్ చేసుకోండి.

**పని పూర్తయిందా, లేదా?**

ఈ కార్యక్రమాలు ఎప్పటికీ పూర్తి కావు. ఒక యుగాన్ని నిర్మించేటటువంటి కార్యక్రమాలకి మీరు ఒక సంవత్సరం గోల్ పెట్టుకుంటారా?

2000 వ సంవత్సరం ఇలాంటివి
తాత్కాలికమైనటువంటి గోల్స్ అవి.

అంటే 2000 వ సంవత్సరం తరవాత ఇంక పనేం ఉండదా? మనం చాలా పిచ్చివాళ్ళం అసలు. రామాయణం చదువుతాం, రావణవధ అయిపోయింది. రామ పట్టాభిషేకం అయిపోయింది. అయిపోయాక రాముడు ఎంత కష్టపడ్డాడో మీకు ఏమైనా అవగాహన ఉందా?

రాముడి పట్టాభిషేకం అయిపోగానే రామరాజ్యం వచ్చేసింది అనా మీ ఉద్దేశ్యం? చంపేయటం ఏముంది, ఒకరోజు పని.

నిర్మాణ కార్యము ఎన్ని సంవత్సరాలు పట్టిందో రాముడికి, మీకు తెలియదు. ఎంతలాగ ఆ నిర్మాణ కార్యాలలో రాముడు మునిగిపోయాడు అంటే,

"నాయనా నువ్వు ఇక్కడ కాదు ఉండాల్సింది" అని ఆయనకి గుర్తు చేయటానికి యముడు రావాల్సి వచ్చింది.

చదివారా ఆ కథ మీరు?



అంటే, ఎంతలాగ ఆయన నిర్మాణ కార్యాలలో మునిగి పోయాడో మీరు ఆలోచించుకోండి.

ఆయనకి టైమే గుర్తు లేదు అసలు. తనో అవతారం, నేనీ అవతారాన్ని చాలించాలి అన్నది మర్చిపోయాడు ఆయన.

మీరు చేస్తున్నటువంటి పనుల్లో,
మీరు అలా మరవగలుగుతున్నారా?
అన్నది ఆలోచించుకోండి.
**అదీ రామకార్యము అంటే.**

రాముడి యొక్క పనిని ఏ మూడ్‌లో చేయాలి అనేది అర్థం చేసుకోండి. సీతాదేవిని వెతకటానికి హనుమంతుడు వెళ్ళాడు. అక్కడే రాక్షససంహారం హనుమంతుడు ఒక్కడు చేయగలడు అని మీకు నమ్మకం ఉంది కదా! మరి ఎందుకు చేయలేదు?

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. అప్పుడు చేయకూడదది. "ఎప్పుడు, ఏ టైమ్‌లో, ఏది చేయాలో మరి మాకు ఎలా తెలుస్తుంది మాస్టారు?" మీకు తెలియాల్సిన పనిలేదు. ప్రకృతికి తెలుసు.

ప్రకృతికి తెలుసు అన్న నమ్మకం మీకు ఉంటే చాలు.
"ప్రకృతికి అంతా తెలుసు. ప్రకృతి ఒడిలో ఉన్నటువంటి
మనము, చేయగలిగినటువంటి పనులు మనస్ఫూర్తిగా
మన లోటు లేకుండా చేస్తూ ఉంటాము"
అనేటటువంటి ఏకైక దీక్ష ఆధ్యాత్మికత.

బాధలు ఉంటాయి, ఉంటాయి. ఆనందకరమైనటువంటి పరిస్థితులు వస్తే ఎగిరి గంతేయాల్సిన పనీలేదు.

ఉన్నాయి, ఆనందకరమైన పరిస్థితులు ఉన్నాయి. అయితే ఏంటీట? కాని మీ లక్ష్యం వైపు మీరు వెళుతున్నారా?

**ఏమిటా లక్ష్యం?**

6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంథులు. వీటి పరిధిని మీరు దాట గలుగుతున్నారా, లేదా

నేను ఇచ్చిన సాధనలే కనుక చూసుకుంటే, ప్రతీ అడుగు అడుగునా మీరు ఈ డైరెక్షన్‌లో ఎలా వెళుతున్నారో మీకు తెలుస్తూ ఉంటుంది.

అందుచేత మీరు ఏ గురువు దగ్గరకి వెళ్ళినా నాకు అభ్యంతరం లేదు. ఆ గురువు ఏమి చెప్పినా ఈ పద్నాల్గింటిలోనే ఏదో ఒకటి చెప్పాలి. 15 వది లేదు.

❖ ఆ గురువు చెప్పినటువంటి ఏ విధానమయినా సరే, అది మీ 6 చక్రాల జాగరణకి అయినా ఉపయోగపడుతుంది. మీ పంచకోశాల నిర్మాణానికి అయినా ఉపయోగపడుతుంది.

లేకపోతే, మీకు ఉన్నటువంటి 3 గ్రంథులను భేదనం చేయటానికి అయినా ఉపయోగపడుతుంది. అప్పుడు మీరు ఏ గురువు దగ్గరికి వెళితేనేం?

నన్ను చాలామంది అడుగుతూ ఉంటారు, "మాస్టారు ధ్యానం చేస్తే ఏ ధ్యానం చేయాలి?" అని.



❖ 360 రోజులు ఉన్నాయి కదా, 360 రకాల ధ్యానం చేసుకోమని చెప్తాన్నేను. ఒకే ధ్యాన పద్ధతి అవలంబించాల్సిన పనిలేదు. ఏదో ఒక ధ్యానంపై ఇష్టము ఉంటే ఓ.కె.

**ఎందుచేత?**

ధ్యానము అనేది చేసేది కాదు అని మీరు గుర్తుంచుకోవాలి అని నా ఉద్దేశ్యము. నిద్రపోవాలి. ఇవాళ చాప మీద పడుకున్నాం, కాకివాయిలో పడుకున్నాం, ఇసుకలో పడుకున్నాం.

రేపు ఏసీ రూమ్‌లో ఏదో హెూటల్‌లో పడుకుంటాం. ఎల్లుండి మామూలుగా మన మంచం మీద ఫ్యాన్లు క్రింద పడుకుంటాం.

ఇలా ఎన్ని రకాల పరిస్థితులలోపడుకుంటున్నారు మీరు? రోజు రోజుకి పరిస్థితులు మారవచ్చు కదా!

కాని ప్రతీరోజు మీరు పడు కుంటున్నారు కదా. పడుకోవటంలో ఏమైనా తేడా వచ్చిందా? నిద్రాస్థితిలో తేడా రాలేదు.

మరి మీరు ఏ మార్గంలో ధ్యాన స్థితిలోకి వెళితే నాకేం! ధ్యాన స్థితికి వెళ్ళండి మీరు.

ధ్యాన స్థితికి వెళ్ళటానికి తలగడా పెట్టుకుని ధ్యానస్థితికి వెళతారో, యూ.ఫోమ్ బెడ్ మీద పడుకుని ధ్యానస్థితిలోకి వెళతారో, మీ ఇష్టం. కాని మనం ఎంత పిచ్చివాళ్ళమో, ధ్యానస్థితిలోకి వెళ్ళే మార్గాన్ని ధ్యానం అనుకుంటున్నాం మనం.

"ఏ యంత్రం మీద ధ్యానం చేయాలి?"

❖ ఏ యంత్రం మీద అయినా ధ్యానం చేయండి. ధ్యానస్థితిలోకి మీరు వెళ్ళిపోతే, ఈ యంత్రాలేం అవసరం లేదు అక్కడ. అర్థమయిందా పాయింట్?

అలాగే ఏ గురువు చెప్పినటువంటి సాధన మీరు చేసినా, చేసుకోండి. ఇవాళ ఫలానా గురువు చెప్పింది చేసుకోండి. ఇవాళ ఫలానా గురువు చెప్పింది చేసుకోండి. లేదా, మీరు ఏదో భక్తుడి జీవిత చరిత్ర చదువుతారు, మీకు మూడ్ వస్తుంది. ఆ భక్తుడు చేసిన మంత్రం చేసుకోండి. ఏమీ అభ్యంతరం లేదు.

రేపు ఇంకొక మంత్రం చేసుకోండి. మంత్రం మార్చేస్తే ఏమవుతుంది? ఏమీ అవదు మంత్రం మార్చేస్తే.

మంత్రం వల్ల జరగాల్సింది ఏమటి, మననం చేసుకోవటం నేర్చుకుని, మీ మనోమయ కోశము గట్టిపడటం. మనోమయ కోశము గట్టిపడటానికి మీరేం చేయాలి? మననం చేసుకోండి.

ఇవాళ వాకింగ్‌కి వెళతారు.రేపు యోగాసనాలు వేస్తారు. ఎల్లుండి జిమ్నాసియంకి వెళతారు. ఇదంతా దేనికి? శారీరక ఆరోగ్యానికి.

ఇవాళ వాకింగు చేశావుకదా, రేపు జిమ్నాసియంకి ఎందుకు వెళ్తానంటున్నావయ్యా అని ఎవడైనా అడుగుతున్నాడా?

వెళ్ళు. ఆ రోజు వెళ్ళాలనిపిస్తే జిమ్నాసియంకి వెళ్ళు. కాని ఇదంతా దేనికి ఉపయోగపడుతున్నాయ్? శరీరము యొక్క ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతున్నాయో,



అలాగే ఏ ఆధ్యాత్మిక సాధన మీరు చేస్తున్నా కూడా ఈ 14 పాయింట్స్ మీదే లింక్ అయివున్నాయి. ఈ పద్నాలుగుని శాస్త్రబద్ధంగా లయబద్ధంగా ఒన్ టు ఆల్ కవర్ చేసుకుంటూ, స్టెప్ వైజు వెళ్ళవచ్చు మనం. దానికి ఈ ప్రయత్నం మనం చేస్తున్నాం.

కాని ఈ విధంగా సంపాదించుకున్నటువంటి ఆరోగ్యం మీకు ఎక్కడ ఉపయోగపడాలి?

ఆశ్రమంలో కాదు. మీ ఇళ్ళల్లో ఉపయోగపడాలి.
ఇళ్ళల్లో ఉపయోగపడని ఆధ్యాత్మికత వేస్ట్.

ఆధ్యాత్మికత ఇళ్ళల్లో ఉపయోగపడటం లేదు కాబట్టే, ఎవడైనా ఆసనాలు వేయటం మొదలు పెడితే, ఇంట్లోవాళ్ళు ఆపుతారు.

ఎందుచేత అంటే, వాడు పారిపోతాడు అని భయం. తరవాత వాడు ఇంటికి ఉపయోగపడడు అని భయం.

**ఈనాడు ఆధ్యాత్మికత ఎంత గొప్ప పేరు తెచ్చుకుంది అంటే**,

వీడు సాధనలు మొదలుపెట్టాడంటే, ఇంకెందుకు పనికిరాడు అని ఇంట్లో వాళ్ళకి టెర్రర్.

❖ కాని నిజమైన ఆధ్యాత్మికత మీరు చేస్తే, మీ ఇంట్లో వాళ్ళకే కాదు, మీరు సమాజానికి, ప్రపంచానికి ఉపయోగపడతారు. ఈనాడు మీరు చేసినటువంటి సాధనలు అవీ, ఇక్కడితో ఆగిపోవు. రేపు రాబోయే తరాలకి కూడ ఉపయోగపడతాయి ఇవి. అందుకే కదా సి.వి.వి. వాళ్ళు అలా ఉండిపోయారు.

అందుచేత, మరి మీ జీవితాల్లో అంత అదృష్టమైన మార్పు తెచ్చుకోవటానికి కొన్ని కఠోరమైనటువంటి మాటలు మాట్లాడినా భరించండి వాటిని.

కాని భరించి, "నాకంటే గొప్పవాడెవడైనా ఉంటాడేమో చూసుకో" అని లోపల అహంకారం ఉందేమో చూసుకోండి. "నేను తప్ప ఇంకొకడు చేయలేడు. రామకృష్ణకి ఇంకొకడు గతి లేడు, నన్ను తప్ప ఎవడ్ని పెట్టుకుంటాడు" అనుకుంటున్నారు ఏమో!

❖ ఆ అహంకారంతో వస్తే, మీరు దెబ్బతింటారు.

లేదు, "నేను పూర్తిగా సహాయపడతాను. కానీ, నన్ను మాత్రం చాలా మృదువుగా నిమరాలి" అంటే, కుదరదది.

వాత పడాల్సి వచ్చినప్పుడు వాత పడాల్సిందే. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. కాని ఒకటి మాత్రము దేనితోను సంబంధం లేకుండా నేను చెప్పగలిగేది ఏమిటి అంటే.

ఇంత అద్భుతమైనటువంటి వ్యక్తుల సమూహము. నాకు ఇంత తొందరగా దొరుకుతుంది అనిమాత్రము నేను కలగనలేదు.

దక్షిణాదికి వచ్చిన తరవాత ఇంత తొందరగా, ఇంత సులభంగా నాకు దొరుకుతుంది అనుకోలేదు. నేను ఇంకా రెండు మూడు జన్మలు ఎత్తాల్సి వస్తుందేమో అనుకునేవాడిని నేను.

హానెస్ట్‌గా చెప్పేటటువంటి మాటలు ఇవి. మీ ఆర్తిగాని, మీ భావనగాని అద్భుతంగా ఉన్నాయి.



**కావలసింది ఒకటే,**

కొంచెం అహంకారాన్ని మర్చిపోయి, మీ శరీరగతమైనటువంటి భావనలను మర్చిపోవాలి. కష్టపడి పని అంతా చేస్తున్నారు. అందుచేత నేను చేస్తున్నాను అనుకుంటున్నారు.

మీరు చేయటం లేదు. మీరు చేయలేరు. అదీ నేను చెప్పేది. కాస్త తలనొప్పి వస్తే మీరు నా మాటలు వినలేరు. మిగతా సంగతి ఎందుకు.

మీరు చేయలేరు.
మీ ద్వారా జరుగుతోంది.
అది మీ అదృష్టం.

అది అర్థం చేసుకోండి ఎప్పుడూ. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనటంలో నా ఉద్దేశ్యం, మీరు ఇంకా మర్చిపోలేకుండా ఉన్నారు.

నేను చేస్తున్నాను ఈ పని అనుకుంటున్నారు. మీరు చేయలేరమ్మా! మీరు చేయలేరు. అసంభవం.

ప్రకృతి ఒప్పుకోకపోతే మీ శరీరాన్ని, చెప్తున్నాను కదా ఇప్పుడే కాస్త తలనొప్పి వస్తే నేను ఈ లెక్చరేం కొడతాను? అక్కడికి పోయి పడుకుంటాను. కదా! అందుచేత.

మేము చేస్తున్నాము అన్నది మర్చిపోండి. మీ ద్వారా జరుగుతోంది చాలా ఆనందించండి!

"నేను చాలా కష్టపరిస్థితులలో ఉన్నాను". ఉండు. "నేను చాలా సుఖ పరిస్థితులలో ఉన్నాను". ఉండు.

మీరు కష్టంగా ఉన్నారా, సుఖంగా ఉన్నారా మర్చిపోండి మీరు.

**సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ**

**తతో యుద్ధాయ యుజ్యస్వనైవం పాపమువాప్స్యసి (భ.గీ.2-38)**

సుఖదుఃఖ ములందును, లాభనష్టము లందును, జయాప జయము లందును సమబుద్ధి గలిగి యుద్ధమునకు సంసిద్ధుడవగుము. ఇట్లు చేసితివేని నీవు పాపమును పొందకుందువు.

❖ ఒక మహత్తరమైనటువంటి కారణము కోసము మనం ఎంత చేయగలుగుతామో, కలసి మెలసి అంతా చేస్తాము అనేటటువంటి దీక్షను తీసుకుంటూ,

మళ్ళీ ఇవాళ ఇచ్చినటువంటి మంత్రాన్ని గుర్తుంచుకోండి. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

మీరు ఎప్పుడు, ఎక్కడ ఉన్నారో అదే కరెక్ట్. గబ గబ గబా మీరు ఇక్కడికి వచ్చేయాలి అనుకున్నారు. కొన్ని కారణాల చేత ఆ రోజు ఇక్కడికి రాలేకపోయారు. ఇంక అదే మనస్సులో, నేను కాకివాయికి వెళ్ళాలనుకున్నాను, రాలేకపోయాను అని అనుకుంటూ కూర్చోకండి.

❖ మీరు అక్కడ ఉండటమే కరెక్ట్. కరెక్ట్ కనుకే ప్రకృతి అక్కడ ఉంచింది మిమ్మల్ని.

**కాని బాధ వల్ల మీరేం చేస్తున్నారు?**

అక్కడ చేయవలసిన పనిని మీరు సక్రమంగా నిర్వర్తించలేకపోతారు. అది తప్పు.



ఎక్కడ మీరు ఉన్నారో అక్కడ మీ కార్యక్రమాలను చాలా కరెక్ట్‌గా నిర్వర్తించుకోండి. ఇక్కడ ఉంటే ఇక్కడ, అక్కడ ఉంటే అక్కడ. ఎక్కడ ఉన్నా కూడా పరిస్థితుల్ని మార్చుకోవటానికి చేసే ప్రయత్నం చేస్తూ,

పరిస్థితులు ఎలాగ ఉన్నా కూడా దానిని పూర్తిగా స్వీకరించటమే **నిజమైనటువంటి ఆధ్యాత్మికత. ఇది మనస్సులో పెట్టుకుని వెళ్ళండి.**

☞ మీకు ఉన్న కష్టాలు, మిగతా భక్తులకు వచ్చినటువంటి కష్టాలతో పోల్చి చూసుకుంటే ఏంటిట?

అర్జునుడు, భీముడు, నకుల, సహదేవుడు, ధర్మరాజు లాంటి వాళ్ళ భార్యని వాళ్ళ కంటి ముందే, వాళ్ళ తాలూకు వాళ్ళే అవమానిస్తూ ఉన్నారు.

☞ ఇంతకంటే పెద్ద అవమానం ఈ కలియుగంలో మీరు ఇంకొకటి ఊహించగలరా? జరిగిందా ఇట్లాంటి అవమానం ఎవరికైనా?

❖ కలియుగం కలియుగం అని ఉత్తినే మనం యుగాన్ని దూషిస్తాం గాని, ఊహించండి ఆ అవమానం ఎలాంటిదో!

అందులో ఎలాంటివాళ్ళు వాళ్ళు? ఒకొక్కడు చీల్చి చెండాడై గలడు అందర్ని. కాని ఎందుకు ఊరుకున్నారు?

"నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్"

ప్రకృతి కరెక్ట్. ఏమి చేసినా కరెక్టే చేస్తుంది.

# మాష్టారు గారి ఆశ్రమాలు – వివరాలు

శ్రీ రామకృష్ణ మాష్టారు గురుదేవుల పేరుమీద
ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఆశ్రమాలు
శ్రీశ్రీ రామకృష్ణ సమర్థ సద్గురుదేవుల ప్రధాన కేంద్రం
**మౌంట్ శంబళ ది గ్లోబల్ పవర్ సెంటర్ దివ్య చేతన్య శక్తిధార కేంద్రం**

**1) శ్రీ గాయత్రీ విశ్వకుండలినీ మహాశక్తి స్థూపము "మహా కాలశక్తి" మాష్టారు గారి సమాధి స్థలము. శ్రీమాతా మారెళ్ళ సక్కుబాయి వరల్డ్ స్పిరిచ్యువల్ లైబ్రరీ ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రము.**

నిర్వాహకులు: శ్రీ యుగంధర్ గారు, శ్రీమతి విజయశ్రీ గారు, సంప్రదించవలసిన నెంబర్: 9949088256/57. **అడ్రస్:** మౌంట్ శంబళ, ది గ్లోబల్ పవర్ సెంటర్, నెం.51/ఏ, 51/3, శంబళ హిల్స్, స్వగృహ ప్యారడైజ్, దేశ్‌ముఖ్ రోడ్, బాట సింగారం పోస్ట్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

**2. గుంటూరు సప్తర్షి ఆశ్రమము:** నిర్వాహకులు: మాష్టారు గారి సహోదరులైన శ్రీ మారెళ్ళ విశ్వనాథ్, శ్రీమతి విజయ గార్లు, సెల్: 9949088261.

**3) శ్రీ అగస్త్యాశ్రమము:** శ్రీ రాసేశ్వరి దేవి సహిత శ్రీ రసేశ్వరస్వామి దేవస్థానం ('శ్రీం' విద్యా ఉపాసనా మహాక్షేత్రం–చంద్రవిద్యా కేంద్రం), పంచవటి నగర్, కొత్తపాలెం, నిజాంపట్నం మండలం, గుంటూరు జిల్లా–522 262. పి. శాంతారావు, కన్వీనర్, శ్రీ కళానిధి ట్రస్ట్, సెల్: 9866646205,శ్రీ ఘంటా మణికుమార్ గారు, సెల్: 9440797769.



**4) గాయత్రీ త్రిశక్తి పీఠం:** డా॥ శ్రీరామ్ గారు నిర్వహిస్తున్నారు. గవర్నమెంట్ హాస్పటల్ రోడ్‌లో, రైలుగేటు దగ్గర, చెంచుపేట, తెనాలి, సెల్: 9966472200, 9290988108.

**5) శ్రీ హంసరామ ఆశ్రమము:** (అగ్ని విద్యా కేంద్రము), కాకివాయి గ్రా॥, చేజర్ల మం॥, నెల్లూరు జిల్లా–524 343, బస్‌మార్గం సోమశిల, కలువాయి రూటు, శ్రీమతి భవానీ మాతా గారు, సెల్: 9491646310, శ్రీ కె.టి. నాయుడు గారు, సెల్: 9440708326, శ్రీ రామచంద్రయ్య గారు, సెల్: 9442206494, శ్రీ ఘంటా మణికుమార్ గారు, సెల్: 9440797749.

**6) శ్రీరామ హంస సహ్యాద్రి ఆశ్రమము:** (ప్రాణవిద్యా కేంద్రము), అడవిపాలెం, పేరాల పోస్టు, ఓడరేవు, చీరాల–523157, శ్రీమతి పార్వతి సుబ్బారావు గారు, సెల్: 8125322293, శ్రీమతి సుమా పేటేల్ గారు, సెల్:9966695081.

**7) చీరాల వేటపాలెం క్షిప్రప్రసన్న నిత్యావతారదత్త క్షేత్రం:** శ్రీమతి ప్రమీల గారు, సెల్:957320368, 9398272576.

**8) శ్రీ షిర్డిసాయి మందిరం** (పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం), 24 కోట్ల శ్రీ గాయత్రీ మహామంత్ర శక్తిస్థూప నిర్మాణం త్వరలో జరగబోతోంది. అడ్రస్:56 వార్డ్, జివిఎంసి, శ్రీ సాయినగర్, ఇందిరా గార్డెన్స్, లంకెలపాలెం, విశాఖపట్టణం, పిన్–531 021, ఫోన్: 08924 –240261, సెల్: 9490011458.

**9) మాస్టర్ ఆర్.కె.గారి నూతన ఆశ్రమం:** విజయవాడ కృష్ణానది తీరం (ఉండవల్లి సెంటర్), శ్రీమతి గౌతమి గారు, సెల్:9885869017.

# మాష్టారు గారి మాస పత్రికలు

**1) మేధా చేతనత్వ విజ్ఞాన మాసపత్రిక**

శ్రీమతి విజయ విశ్వనాథ్, ఇం.నెం. 16-2-751/1/ఎ, బి.డి.ఆర్. టవర్, ఫ్లాట్ నెం. 305, అస్మాన్‌ఘడ్ కరెంట్ ఆఫీస్ దగ్గర, కరన్‌బాగ్, సైదాబాద్, హైదరాబాద్-500 059, సెల్: 9949088261.

**2. స్వర్ణయుగము:** అడ్రస్: గురు సీతారామ్, కోమటిగుంట, సీసలి పోస్టు, కాళ్ళ మండపం, పంచవీరభద్ర, 8-2-6/7, ఎన్.అగ్రహారం, భీమవరం-534201, సెల్: 90106 47325, 08816241359.

మాష్టారు గారి స్పీచెస్ తెలుగులో గాయత్రీ మంత్ర ప్రాముఖ్యత:

www.awgpsouth.org. English Speeches: www.th8revolution.com.

**మాష్టారు గారి పుస్తకాలు**

శ్రీ శ్రీరామకృష్ణ గురుదేవులు దివ్యచరిత్ర మూడు భాగములుగా ప్రతులకు

**శ్రీమతి పి. సురేఖ గారు,**

విజయవాడ, సెల్: 9440162800.

So far nearly 126 books published by

**మణి, సుపర్ణ, సౌజన్య, శ్రీనివాస్ మరియు అనూష**

manitheosophydatta@gmail.com

mani_missionrk@yahoo.co.in-09966307797

Printed at Hyderabad.



## భీమవరం (ప.గో.జిల్లా) నుండి వెలువడే సాహిత్యం వివరాలు

| | | రూపాయలు |
|---|---|---|
| 1. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 250.00 |
| 2. | ఆత్మకథ | 240.00 |
| 3. | ఐశ్వర్యము యొక్క మానసిక స్థితి | 500.00 |
| 4. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 5. | నవ్య యుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 6. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 7. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 40.00 |
| 8. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 9. | విశిష్ట యోగసాధనలు-1 | 25.00 |
| 10. | యమ నియమాలు | 30.00 |
| 11. | పథ్యములు-అపథ్యములు | 30.00 |
| 12. | శ్రీసూక్తము | 30.00 |
| 13. | ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే | 30.00 |
| | స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా | 600.00 |

**: ప్రతులకు :**

**గురు సీతారామ్,** హైదరాబాద్, 9010647325, 9010647325

భీమవరం, పంచవీరభద్ర, 8-2-6/7, ఎన్. అగ్రహారం,

భీమవరం- 534 201, ఆంధ్రాబ్యాంక్,

భీమవరం బ్రాంచ్ ఎకౌంట్ నెం. 00461 00110 20050,

IFSC Code: ANDB 0000046.

## సమర్థ సద్గురు వేదపీఠము నుండి వెలువడిన మహాగ్రంథాలు

**ఏడు భాగాలు 'శ్వాస మహావిజ్ఞాన్' (వెల: 273/-)**

| | రూపాయలు |
|---|---|
| ప్రాణవిద్య | 42-00 |
| రహస్యవాణి ద్వారా సమర్థ సద్గురు స్పర్శ | 100-00 |
| రహస్య కిరణాలు | 33-00 |
| ఇక విద్యార్థులంతా వివేకానందులే | 150-00 |
| మహాశూన్యోపాసన (ఓ మహత్తర రహస్యోపాసన) | 33-00 |
| సాయికి నీవు శిష్యుడివా? భక్తుడివా? | 24-00 |
| మహా మహిమోపేత మహా స్తోత్రాలు | 24-00 |
| శ్రీ విద్యారహస్యనామ లాలిత్యానుగ్రహ దీపిక | 24-00 |
| కేవలం ఉచ్ఛరించి చూడు | 15-00 |
| ప్రదక్షిణల మహత్యం (వైజ్ఞానిక రహస్యాలు) | 24-00 |
| శబ్ద విజ్ఞాన వైభవం | 33-00 |

**పుస్తకముల కోసం సంప్రదించవలసిన చిరునామా:**

**సమర్థ సద్గురు వేద పీఠము**

బి-135, అమరావతి ప్లాట్స్, తెనాలి.


**వి.పి.పి. సౌకర్యము కూడా కలదు. ఫోన్ ద్వారా పోస్టులో తెప్పించుకోండి**

Ph: 08644-225947, 255287, 9440257971, 9550965552

venkateswaraprasad.akkarazu@gmail.com




# PARASHAKTHI MANTRA DEEKSHA (Initiation)



Adi Parashakthi





Mahavtar Babaji

**Contact for:**

**Parashakthi Manthra Diksha (Initiation)**

**Sri Gayatri Para Lalithamba Spiritual Org.**

Founder:

**ADURI UDAYA BHASKAR**

**Mob: 9492849026**

Contact 4.00 pm to 6.00 pm only

Chief Organizer:

**Mr. Chetan Swarup,** +91 76608 44296

## Organizers

| | |
|---|---|
| **Sri U. Appa Rao** | +91 98661 88767 |
| **Sri I. Venu Gopal Reddy** | +91 73370 08379 |
| **Mr. A. Ramkumar** | +97 15626 44349 |
| **Mr. T. Narasimha Rao** | +91 98675 97789 |
| **Mr. C. Suresh Reddy** | +91 96110 77455 |



# PARASAKHTI HOMA



Parasakhti Homa is a science utilized by spiritual scientists from time immemorial. Homa-Pit or vessel is Pyramid shaped.When you perform Homa in the kindled holy fire with specified items, it transforms itself to an atomic-reactor where the energy is created and disbursed or transmitted around creating an aura around, and that auric shield is an atomic radiation resistance cover also.

Homa is the science of purification of the atmosphere through the agency of holy fire. This simple Homa will keep your home free of harmful bacteria as well, negative energy's and is a protection to you and your family members. You can place a flower (red-Blue-Yellow) and apply Sandal paste or Kumkum (a pinch will do) on the Parashati Picture/photo and then kindle an oil-lamp and three agarbathis. Then you can perform 'Parasakth Homa' in a pyramid shaped homa vessel with a mixture of Hawanpowder with clarified butter and 'Navagandhas' in the Holy Fire of Homa Vessel. Sliced small pieces of sandalwoods or substiutes can be used alongwith few pieces of camphor to kindle the Holy Fire-then you can perform Homa with Parasakhti Manthra Japa. When you chant the **last syllables of the Manthra-'Kleem' add Sivayanamaha 'Svaha'.**

**KRAUM-GAUM-AIYIM-SAUM-HAUM-AOUM-HREEM-SREEM-KLEEM.**

Then-put a pinch of Hawanpowder Navagandha, clarified butter mixture into the holy fire with 'svaha', with devotion and



absorption. Nine arpanam of Havis with Manthra (pranayama) is more than enough. (You can increase the number of Arpanam to multiples of nine). Then do arathy with camphor that is nine times with Parasakthi manthra. To the Deity Mother Godess is present. If you have placed Prasadham-then after the 'Arathy' you can distribute. **The effect of this Homa will last for 27 hrs.** This simple Homa itself is an evolution quickening technique.

When you perform the Homa-the auric shield or auric cover is formed around $10^{1/2}$ cents of land at a height of 90 feet and this auric cover remains there for 27 hrs. Don't forget even atomic radiation cannot penetrate this auric shield and only this Parasakthi Homa can create this radiation cover. To strenghthen the auric cover further, you can perform the Homa in the evening too. (Ideal time is sunrise and Sunset). In case of an atomic war-you may have to perform the Homa continuously-then the minimum number advised is sixtimes a day.

Parasakthi Manthra has to be coupled with breath then it becomes 'Parasakhti Pranayama'- Parasakhti Manthra is a combination of nine root Pranavas. These are the Pranavas of nine Kalpas and is the most powerfull Manthra. KRAUM-GAUM-AIYIM-SAUM-HAUM-AOUM-HREEM-SREEM-KLEEM. At the end chant Sivayanamaha. At every rotation, then you attain. The fruitfulness of Navakkari.

## Pranayama:

When you chant the Manthra mentally turn your attention to the spine as well to the inhalation and exhalation. Imagine with the start of inhalation cold life energy is ascending through the spine to the cerebellum and as the life energy teaches each chakra mentally chant the pranava of the concerned

chakra-with the mental chanting of 'Kleem' the cold life energy reaches the hinder part of the brain or 'Lingachakra', during a three second internal retention rotate the cold ascended life current once around the 'Linga Chakra' and during exhalation hot life current starts descending downward through the Chakras as the life current traverses downwards- at each Chakra mentally chant the concerned Pranava of the Chakra in front side of the Chakra as it reaches the root Chakra with Kreem Pranayama is over and after a pause of one second repeat the manthra (Pranayama) sadhana nine times and is one round. One round of this Pranayama gives the Sadhaka one year's natural spiritual evolution or his rate of vibration is raised in another sense, his evolution is quickened. During exhalation the Manthra has to be given in reverse order- **"Kleem-Sreem-Hreem-Aum-Haum-Saum-Aiyim-Gaum-Kreem".**

In this Manthra or Pranayama, inhalation and exhalation is equal and is nine seconds-with an internal retention of 3 seconds at linga chakra and one seconds pause before the start of the next pranayama and altogether one pranayama may take 22 seconds-such 9 pranayama is one round. Maximum number of Pranayama one can perform in one sitting in initial stage is 144 or 16 rounds and theoretically it can provide prathyahara-conscious withrawal of Panchendriyas.This pranayama has to be done with with **Hastha mudra Khechari** with rolled back tongue and gaze of the eyes has to be placed in between the eye brows 'Anja' or at 'Lalada chakra' two fingers above 'Anja'. (We are not interested in Kechari mudra ie final stage of Kaki mudra-an hibernation techenic-Polar bear weathers off winter in Hathayogic Kechari).



## MOVEMENT OF LIFE FORCE (Prana) IN THE HUMAN BODY

Just as sunrise and sunset times are standard, our human body breathes correctly 21,600 times every day. 6-00 am to 6-00 am. These are fixed timings which do not change.

**Timings of breaths that run in different period cycles**

| | | | | |
|---|---|---|---|---|
| 6-00 am | - | 6-40 am | Mooladharamu | 600 |
| 6-40 am | - | 1-20 pm | Swadistanamu | 6,000 |
| 1-20 pm | - | 8-00 pm | Manipurakam | 6,000 |
| 8-00 pm | - | 2-40 am | Anahathamu | 6,000 |
| 2-40 am | - | 3-47 am | Vishudhi | 1,000 |
| 3-47 am | - | 4-54 am | Aagnya | 1,000 |
| 4-54 am | - | 6-00 am | Sahasraaramu | 1,000 |

Even from 3-46 am to 6-00 am, our Breath is in Sahasrara and aagnya. So we call it Brahmi Muhurtham. The actual sadhana starts at the heart position from 8 pm. Prana Shakti can be used for bodily needs from 6-00 am to 8-00 pm. These should be noted.

**OM TAT SAT**
**"AT THE FEET OF MY MASTER'S "**
**Om Om Om Om Om**

## List of Books Published by
### Sri GAYATHRI PARALALITHAMBA SPIRITUAL ORGANIZATION

1. స్తోత్ర విజ్ఞానము–I 2. స్తోత్ర విజ్ఞానము–II
3. స్తోత్ర విజ్ఞానము–III (సమర్ధ సద్గురు సాధనలు) రోగరహిత జీవితానికి–వైజ్ఞానిక సమాధానాలు Scientific & Spiritual Remedies by Dr.R.K., M.Sc., Phd.
4. స్తోత్ర విజ్ఞానము–IV (సూర్యోపాసన) రోగరహిత జీవితానికి వైజ్ఞానిక సమాధానాలు Scientific & Spiritual Remedies by Dr.R.K., M.Sc., Phd.
5. స్తోత్ర విజ్ఞానము–V (గురుపాదుకాస్తవం), శారీరక మానసిక సమస్యలు–వాటికి సమాధానాలు Pranic Healing & Spiritual Remedies by Dr. R.K., M.Sc., Phd.
6. స్తోత్ర విజ్ఞానము (అఖండ గురుసత్తా సాధనలు), శారీరక మానసిక సమస్యలు–వాటికి సమాధానాలు Self Healing & Spiritual Remedies by Dr. R.K., M.Sc., Phd.
7. శ్రీ గురు తత్త్వము, పరమ గురువుల–శాస్త్రవేత్తల సందేశం, శారీరక మానసిక సమస్యలకు ఆధ్యాత్మిక సమాధానాలు
8. శ్రీ మన్నవ రాజరాజేశ్వరీ మాతృసందేశం
9. The Vibrant Life "Diabetes Type I & II Cure in 72 hours" by the medical board Dr. Biswaroop Roy Chowdhury, Ph.D.
10. The Vibrant Life Part-II **(11)** A Vibrant Life
12. Science & Spirituality, శారీరక మానసిక సమస్యలు–సమాధానాలు
13. సమగ్ర యోగ దర్శనం
14. Healing for well being Alternate Remedies
15. అశ్వినీ సూక్తము (Avyaktha Yoga Dhyanam)
16. అశ్వినీ సూక్తము–II
17. సద్గురు దేవా–పాహిమామ్; రమణ తత్త్వసాధన (18) శ్రీ గురుతత్త్వ సాధన
19. ప్రాణం జీవాధారమైన అగ్ని (Prana-The Vital Fire)
20. అమృతత్త్వ విద్య (21) గీతా సందేశం (22) గీతా సందేశం-II
23. శ్రీ అరవిందుల అలీపూర్ ఆశ్రమవాసం (జైలులో)
24. శ్రీ అరవిందో "సావిత్రి" (25) Introduction to Parasakthi Kriya Yoga

పుస్తకాల రూపకల్పన - **ఆదూరి ఉదయ భాస్కర్**



# (మహా) శుభ కామన

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీ మహీశాః
గోబ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం, లోకా సమస్తాః సుఖినోభవంతు
కాలేవర్షతుపర్జన్యః పృధ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణా సంతు నిర్భయాః
సర్వేభవంతు సుఖినః సర్వేసంతు నిరామయాః
సర్వేభద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్
అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతుపౌత్రిణః
నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం
ఓం శాంతిః శాంతిః శాంతిః

అసతోమా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మా అమృతంగమయా
స్వార్థం మా పరమార్థంగమయా
అవ్యవస్థాం మా సువ్యవస్థాంగమయా
ఓం శాంతిః శాంతిః శాంతిః శాంతిః శాంతిః

